క్లుప్తంగా

బీజేపీ సభ్యత్వ నమోదు



మక్తల్: బీజేపీ పార్టీ పిలుపు మేరకు గురువారం మండలంలోని లింగంపల్లిలో అసెంబ్లీ ఇన్‌చార్జి ప్రసన్న బాల్‌రాంరెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాని మోదీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటింటికీ చేరేవిధంగా అందరూ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, మక్తల్ కన్వీనర్ కర్నిస్వామి, బీజేపీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, నరేష్, తాయప్ప, నాగరాజు, నర్సింహ, శివకుమార్, మహేష్ పాల్గొన్నారు.

దివ్యాంగుల నమోదు చేపట్టాలి



నర్వ: దివ్యాంగ విద్యార్థుల నమోదును చేపట్టాలని నోడల్ అధికారి రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని ఉన్నత పాఠశాలలో దివ్యాంగ విద్యార్థుల ఆన్‌లైన్ నమోదుపై శిక్షణ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రశస్త్ యాప్‌లో గుర్తించిన దివ్యాంగ విద్యార్థులను ఆన్‌లైన్ నమోదు చేపట్టాలన్నారు. పాఠశాలలో ఉండే దివ్యాంగ విద్యార్థుల గుర్తింపు ప్రక్రియను చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో శిక్షకులు మల్లేష్, సీఆర్పీ రోజ, నర్సిములు, ఐఈఆర్పీ రవి, హెచ్‌ఎంలు చంద్రశేఖర్, శిరీష, వెంకటేష్, దామోదర్‌రెడ్డి, ఉస్మాన్ పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దుచేయాలి



దామరగిద్ద: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్‌ను పునరుద్ధరించాలని కోరుతూ సీపీఎస్ ఉద్యోగులు గురువారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి మాట్లాడారు.. ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పాతపింఛన్‌ను అమలుచేసి ఉద్యోగుల సంక్షేమానికి కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి



మరికల్: మిలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వారి అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్‌సిక్తా పట్నాయక్‌ను కలిసి వినతి పత్రాన్నిచ్చారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు కన్నయ్య మాట్లాడుతూ ఆరు సీజన్లుగా పెండింగ్‌లో ఉన్న మిల్లింగ్ చార్జిలు, ట్రాన్స్‌పోర్టు చార్జిలు వెంటనే చెల్లించాలని కలెక్టర్‌ను కోరారు. జిల్లా మిల్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నయ్య, దినేష్‌కుమార్, శ్రీనివాస్, విజయ్, వెంకటేశ్వర్లు, విఠల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మక్తల్: పట్టణంలో ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ విజయ్‌గౌడ్ తల్లిపెద్ద నారాయణమ్మ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రాజుల ఆశిరెడ్డి బాధిత కుటంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను సరిచేసుకోవాలి

మద్దూరు: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితాను ప్రతి గ్రామంలో ప్రదర్శన ఉంచామని, అందులో ఎమైన తప్పులుంటే మీ పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ నర్సింహారెడ్డి ప్రజలకు సూచించారు. గురువారం కొత్తపల్లి మండలంలోని దుప్పట్‌గట్, నిడ్జింత గ్రామాల్లో ఎంపీఓ రామన్నతో కలిసి పర్యటించారు. దుప్పట్‌లో పంచాయతీ రిజిస్ట్రర్లను, డ్రిప్ ఇరిగేషన్‌ను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నిడ్జింత గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ.. నిధులు ఉన్న జీపీలో ఎద్దైన సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామంలో రోడ్లపై నీరు నిల్వడం, తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వాటికి సంబంధించిన పనులు చేయిస్తామని తెలిపారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మక్తల్‌లో..



మాగనూర్‌లో..



పెద్దజట్రంలో

పోరాట యోధురాలు ఐలమ్మ



నారాయణపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి

సాక్షి, నెట్‌వర్క్: వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ ఆమె అడుగు జాడాల్లో నడవాలని ఎమ్మెల్యే డాక్టర్‌చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో ఎస్‌ఆర్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ జయంతిని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.. చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు జిల్లా కేంద్రంలో తగిన స్థలాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. అదేవిధంగా బీజేపీ రాష్ట్ర నాయకులు నాగూరావు నామాజీ మాట్లాడారు.. చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలను గుర్తుచేశారు. అలాగే సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల హక్కుల కోసం భూస్వాముల అక్రమార్కులకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారిమణి ఐలమ్మ అన్నారు. కార్యక్రమంలో జిల్లా రజక సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, సాయిబన్న, సీపీఎం నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

■ కోస్గి మండలంలోని ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని స్థానిక శివాజీ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువు రు నాయకులు మాట్లాడారు.. రజక సంఘం అధ్యక్షుడు దస్తయ్య, శేఖర్, ఎల్లప్ప, నారాయణ, శంకర్, బస్వరాజ్, కృష్ణయ్య, ఈశ్వరయ్య, రఘు, శ్రీనివాస్, నర్సింహులు, అశోక్ పాల్గొన్నారు.

■ ఊట్కూర్ మండలం పెద్దజట్రంలో గురువారం రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పి ంచారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కతలప్ప, కిరణ్‌కుమార్, నాయకులు సాయిలు, నరేష్, తిమ్మప్ప, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

■ మరికల్ మండలంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధురా లు చాకలి ఐలమ్మ జయంతిని మండల కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి తెలంగాణ కోసం ఆమె చేసిన పోరాట పటిమలను గుర్తు చేసుకున్నారు.బుచ్చప్ప, చిన్నబాలు, బసంత్, సూర్యమోహన్‌రెడ్డి, రాజేష్, కృష్ణయ్య, ఆంజనేయులు, హరీష్, వేణు, రమేష్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

■ ధన్వాడ డలంలోని గురువారం రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ఉమేష్, గోవర్ధన్‌గౌడ్, నర్సింహులునాయుడు, పటేల్ నర్సింహులు, సుధాకర్ రెడ్డి, రాజు, సుదర్శన్ పాల్గొన్నారు.

■ మాగనూర్ మండలంలోని ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని రజకసంఘం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈమేరకు.. రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వాబయ్య మాట్లాడారు.. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీనివాసులు, వెంకటయ్య, ఆంజనేయులు, కృష్ణయ్య, నవీన్, వెంకటేష్, నరేష్, మహాదేవ్, అభిలాష్, మారుతి, నాగేష్, లింగప్ప పాల్గొన్నారు.

■ మద్దూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో స్ఫూర్తినిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ అని పలువురు కొనియాడారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఆర్‌ఐ శ్రీనివాస్‌గౌడ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

■ మక్తల్ మండలంలోని ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని పట్టణంలో జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని అనుగొండలో ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు, మాజీ సర్పంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

■ నర్వ: తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీరవనిత చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. అంతకుముందు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు విశ్రాంత జీహెచ్‌ఎం సంజన్న, జగన్నాథం, తిరుపతయ్య, బొజ్జన్న, నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, చెన్నయ్యసాగర్, కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నారాయణపేట రూరల్ : మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. మండలంలోని కోటకొండకు చెందిన మహిళా సంఘం సభ్యురాలు రాధికకు ప్రభుత్వ సబ్సిడీతో మంజూరైన గానుగ నూనె తయారీ కేంద్రాన్ని గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు.. కార్యక్రమంలో జయలక్ష్మి వెంకట్రాములుగౌడ్, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాజు, ప్రభంజన్ రావు, బొల్లు రాములు, పంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి, ప్రత్యేక అధికారి రాములు, ఎంపీడీఓ సుదర్శన్, అంజయ్య, జయన్న, గోపాల్ పాల్గొన్నారు.



ధన్వాడలో



మరికల్‌లో



కోస్గిలో నివాళులర్పిస్తున్న నాయకులు

ఆలయ నిర్మాణానికి సహకరించండి

ఆత్మకూర్: హరిహరపుత్ర అయ్యప్పస్వామి నూతన ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ విరాళాలు అందించి సంపూర్ణంగా సహకరించాలని మాజీ ఎంపీపీ డాక్టర్ మొగిలి శ్రీధర్‌గౌడ్, శృతి జ్యువెల్లర్స్ అధినేత గాడి లక్ష్మీనారాయణ కోరారు. స్థానిక అయ్యప్పకాలనీలో రూ. 3 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయానికి ఇది వరకే రూ.1.70 కోట్లు ఖర్చయ్యిందని, ఇంకా రూ.1.30 కోట్లు నిధులను విరాళాల రూపంలో అందిస్తే నిర్మాణ పనులు త్వరగా పూర్తవుతాయన్నారు. ఈసందర్భంగా స్థానిక ఎంపీడీఓ సుజాత, ఎంపీఓ శ్రీరాంరెడ్డి, కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ, కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులకు కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు జిన్నారం శ్రీను, కూరగాయల రఘు, దివాకర్, భరత్ ఉన్నారు.



ఎంపీడీఓతో మాట్లాడుతున్న అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు

పంచాయతీ కార్యదర్శుల నిరసన

మాగనూర్: నల్లగొండ జిల్లాలో ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేయటాన్ని నిరసిస్తూ ఎంపీడీఓ, మండల పంచాయతీ కార్యదర్శులు గురువారం మండలంలోని నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం మండల ఎంపీడీఓ రహ్మతుద్దీన్, ఇన్‌చార్జి ఎంపీఓ విజయలక్ష్మిలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

నూతన ఎంఈఓలకు సన్మానం



నారాయణపేటలో ఉపాధ్యాయులకు సన్మానిస్తున్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన జీహెచ్‌ఎం బాలాజీని గురువారం తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేశారు. కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు విశ్వనాథరెడ్డి, నర్సింహులు, జీహెచ్‌ఎంలు వేణుగోపాల్, భారతి, అనురాధ, తపస్ నాయకులు నర్సింహ, సీతారాములు, అమర్‌నాథ్, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, రాజేష్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

■ కోస్గి మండలం ఎంఈఓగా జీహెచ్‌ఎం శంకర్‌నాయక్, గుండుమాల్ మండల ఎంఈఓగా గుండుమాల్ జెడ్పీహెచ్‌ఎస్ జీహెచ్‌ఎం శేఖర్‌రెడ్డి స్థానిక విద్యావనరుల కేంద్రంలో గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ మేరకు.. పలు సంఘాల నాయకులు భ్యాతలు చేపట్టిన వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

■ మరికల్ మండల ఇన్‌చార్జి ఎంఈఓగా స్థానిక బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన మనోరంజిని నియామకం కావడంతో గురువారం తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. జీహెచ్‌ఎం నాగరత్నమ్మ, బాలనారాయణ, రవీందర్‌గౌడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

■ మద్దూరు మండలం ఇన్‌చార్జి ఎంఈఓలుగా బాధ్యతలు చేపట్టినా బాలకిష్టప్ప, ఆంజనేయులుకు పీఆర్టీ యూ, మండల సీఆర్‌పీలు గురువారం ఆయా మండల కేంద్రాల్లోని ఎమ్మార్సీ కార్యాలయాలో శాలువాతో సన్మానించారు. పీఆర్టీయూ నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాసులు, రాజు, సీఆర్‌పీలు కృష్ణారెడ్డి, కాశప్ప, రాజు పాల్గొన్నారు.

■ దామరగిద్ద ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన మొగుల్‌మడ్క పాఠశాలకు చెందిన జీఎచ్‌ఎం కృష్ణారెడ్డిని వివిధ ఉన్నత పాఠశాలల జీహెచ్‌ఎంలు ఆయ నను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సీఆర్‌పీలు ఉషనప్ప, నాగేందర్ పాల్గొన్నారు.

■ ఊట్కూర్ మండల ఇన్‌చార్జి ఎంఈఓగా చిన్నపొర్ల ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎం రామచంద్రాచారి గురువారం పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనకు వివిధ సంఘాల నాయకులు సన్మానించారు. కృష్ణ, నర్సింగప్ప, గోపాల్, పృథ్వీరాజు, మాణిక్‌ప్రభు తదితరులు పాల్గొన్నారు.

■ మక్తల్ మండల ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ అనిల్‌గౌడ్‌కు పట్టణంలోని బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో గురువారం పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులుగౌడ్, రంగప్ప, రాజశేఖర్, రవికుమార్, కతలప్ప, తిరుమలేష్ పాల్గొన్నారు.

■ నర్వ మండల ఎంఈఓగా జీహెచ్‌ఎం రామకృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలో విద్యాభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని తెలియజేశారు.



కోస్గిలో ఎంఈఓలను సన్మానిస్తున్న నాయకులు



మక్తల్‌లో..

అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్‌ఐ వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న ఎస్‌ఐ రాముడు

నారాయణపేట: విద్యార్థులు పాఠశాలకు వచ్చేపోయే సమయంలో అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని రూరల్ ఎస్‌ఐ రాముడు సూచించారు. గురువారం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోటకొండలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన నిర్వహించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ.. పాఠశాలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వాటికి దూరంగా ఉండాలని ఎవరైనా ఎలాంటి వేధింపులకు గురిచేసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్: యువతను చెడు వ్యసనాలకు బానిస కాకుండా సమాజంలో గంజాయి, డ్రగ్స్‌ని నిర్మూలిద్దామని ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, శ్రీసాయి ఆస్పత్రి వైద్యులు డాక్టర్ గందె కార్తీక్ అన్నారు. పట్టణంలోని స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో గురువారం ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ సంఘాల ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. బడి పిల్లల నుంచి యూనివర్సిటీ విద్యార్థులు, సినీ ప్రముఖులు, వ్యాపారవేత్తలు ఈ మత్తుకు బానిసలు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి అక్రమ వినియోగానికి, చట్టవిరుద్ధమైన డ్రగ్స్ రవాణకు పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ, సీఐటీయూ జిల్లా కార్యదర్శులు నరహరి, మొహ్మద్ అలీ, బలరాం, ట్రెయినింగ్ ఎస్‌ఐ గాయత్రి, ప్రిన్సిపాల్ పద్మావతి, సంఘాల నాయకులు బాలు, కృష్ణ, శ్రీను, పవన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జీహెచ్‌ఎం

నారాయణపేట రూరల్ : ఇటీవల జరిగిన బదిలీ, పదోన్నతులలో తిరుమలపూర్ పాఠశాల నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు.. కోటకొండ జీహెచ్‌ఎం సునీత ముఖ్యఅతిథిగా హాజరై ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఆమె మాట్లాడారు.. చక్కటి సేవలు అందించి, ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు అంబర్ నాథ్, నవీన్, వినయ్, ప్రియాంక, విజయలక్ష్మి, అశ్విని, సాయికిరణ్, అజీమా పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం పదిలం



చిన్నారులకు అన్నప్రాసనం చేస్తున్న టీచర్లు



అమరచింతలో..

కోస్గి: బాల్యం బలహీనం కాకుండా పౌష్టికాహారంతోనే మహిళా, శిశు ఆరోగ్యం పదిలమని గుండుమాల్ పీహెచ్‌సీ వైద్యురాలు కిష్టమ్మ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వాహకులు సమిష్టిగా పోషణ్ అభియాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు.. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రత్యేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నాయని, ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పౌష్టికాహారంపై ఏర్పాటు చేసిన పలు రకాల పౌష్టికాహార నమూన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాయన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ మాదవి, ఏఎన్‌ఎం సావిత్రి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

అమరచింత: నిత్యం పోషక పదార్థాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నర్మద అన్నారు. మండలంలోని పాంరెడ్డిపల్లిలో గురువారం పోషణ అభియాన్‌లో ఆమె మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు, కిషోర బాలికలను తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మాగనూర్: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో మహిళలు భాగస్వామ్యం కావాలని ఎంపీడీఓ రహ్మతుద్దీన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వడ్వాట్‌లో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నీటినిల్వ ఉంచకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక పల్లె దవాఖానను తనిఖీచేసి వైద్య సిబ్బంతో మాట్లాడారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రించాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ రహ్మతుద్దీన్

మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలు

ధన్వాడ: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో రెండురోజులుగా మండలస్థాయి 68 ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. ఆయా పాఠశాలలకు చెందిన అండర్ 14, 17 బాలురు క్రీడా పోటీలు నిర్వహించారు. ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, పోటీలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు హెచ్‌ఎం నర్సింహాచారి. స్థానిక కొండాపూర్ గిరిజన గురుకుల విద్యార్థులు ప్రతిభ చాటారు. ముఖ్యఅతిథిగా ఎస్‌ఐ రమేష్ పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ గాయత్రి, పీడీ అనంతసేన, పీటీ రామ్మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఖోఖో ఆడుతున్న క్రీడాకారులు

పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేయాలి

నారాయణపేట రూరల్: మండలంలోని కోటకొండ పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ పీవైఎల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డికి గురువారం వినతిపత్రం అందించారు. ఈ మేరకు.. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సలీం మాట్లాడారు.. పీహెచ్‌సీలో అన్నిసౌకర్యాలు కల్పిస్తూ 24గంటలు పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

తాగు నీటికోసం ధర్నా

దామరగిద్ద: ఐదురోజులుగా మిషన్‌భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో కాన్‌కుర్తిలో నీటి ఎద్దడి నెలకొంది. స్థానిక రామలింగేశ్వరకాలనీ మహిళలు తమకు నీటిసదుపాయం కల్పించాలని గురువారం రోడ్డుపై నీటిబిందెలతో రాస్తారోకో చేపట్టారు. వారు మాట్లాడారు.. మూడు రోజులుగా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న సరిపడ నీళ్లు అందడం లేదని వాపోయారు. వెంటనే నీటి సదుపాయం కల్పించాలని కోరారు.



నీటి బిందెలతో రాస్తారోకో చేస్తున్న మహిళలు